# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సూక్ష్మ-క్షేత్రస్థాయిలో ప్రణాళికలు

**- భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి**

**- టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్**

తిరుమల: ఎల్లో సింగం

తిరుమల పవిత్రత కాపాడటమే కాకుండా సాధారణ భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడం ముఖ్య లక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సూక్ష్మ, క్షేత్రస్థాయి ప్రణాళికలు రూపొందించి భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని టీటీడీ ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు.

తిరుమల అన్నమయ్య భవన్ లో ఆయన టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, టీటీడీ వివిధ విభాగాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను వివరించారు.

సమావేశంలోని ముఖ్యాంశాలు:

2025 సాలకట్ల బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి.జిల్లా పాలన, పోలీసులతో కలిసి సూక్ష్మ- క్షేత్రస్థాయి ప్రణాళికలు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చినప్పటికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా పాల్గొనగలిగేలా సమన్వయంతో ఏర్పాట్లు. ఇప్పటికే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, ఆభరణాల శుభ్రత, వాహనాల ట్రయల్ రన్ పూర్తి.ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు. సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు గరుడసేవ ధ్వజారోహణం రోజు (సెప్టెంబర్ 24) రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పణ. సెప్టెంబర్ 25న పిఏసి-5ను ప్రారంభం. సివిల్ ఇంజినీరింగ్ పనులకు రూ.9.50 కోట్లు, విద్యుద్దీపాలంకరణకు రూ.5.50 కోట్లు కేటాయింపు. దాతల విరాళాల ద్వారా రూ.3.50 కోట్లతో పుష్పాలంకరణ. పుష్పాలంకరణకు 60 టన్నుల పుష్పాలు వినియోగం.

బ్రహ్మోత్సవ రోజుల్లో సిఫార్సు లేఖల ద్వారా గదుల కేటాయింపులు రద్దు. ఈ సమయంలో 3500 గదులు ఆఫ్‌లైన్‌లో సాధారణ భక్తులకు మాత్రమే కేటాయింపు. భక్తులు వాహన సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించేందుకు ఈ ఏడాది 36 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు. 1.16 లక్షల ప్రత్యేక దర్శన టికెట్లు, రోజూ 25 వేల %బాణ% టోకెన్లు (గరుడసేవ మినహా) విడుదల. అన్ని ప్రివిలేజ్ దర్శనాలు రద్దు. వీఐపీ బ్రేక్ దర్శనం స్వయంగా విచ్చేసే ప్రోటోకాల్ ప్రముఖులకే పరిమితం.

**రోజూ 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్.**

20 హెల్ప్ డెస్కులు ఏర్పాటు. ప్రతి గ్యాలరీలో భక్తుల అభిప్రాయాలను సేకరించేందుకు శ్రీవారి సేవకులు ప్రత్యేకంగా నియామకం.గరుడసేవ రోజున భక్తులకు 14 రకాల వంటకాలు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కేంద్రంలో రోజూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు అన్నప్రసాద వితరణ.

తిరుమలలో 24 ప్రాంతాల్లో సుమారు 4000 వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు.తిరుపతిలో అలిపిరి లింక్ బస్‌స్టాండ్, నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్, ఇస్కాన్ గ్రౌండ్, ఎస్వీ మెడికల్ కాలేజ్ గ్రౌండ్, భారతీయ విద్యాభవన్ గ్రౌండ్, దేవలోక్, %శ్రా% టూరిజం




ఓపెన్ ఏరియాల్లో మొత్తం 5250 ద్విచక్ర వాహనాలకు, 2700 కార్లకు పార్కింగ్ స్థలం కేటాయింపు పార్కింగ్ ప్రదేశాల నుండి తిరుమలకు ఆర్టీసీ బస్సులు. సాధారణ రోజుల్లో ఆర్టీసీ బస్సుల ద్వారా 1900 ట్రిప్పులు, గరుడసేవ రోజున 3200 ట్రిప్పులు తిరిగేందుకు ఏర్పాట్లు. 2000 మంది టీటీడీ భద్రతా సిబ్బంది, 4700 పోలీసు సిబ్బంది, 450 సీనియర్ అధికారులు విధులు. 3500 మంది శ్రీవారి సేవకుల ద్వారా భక్తులకు సేవలు. 3000 సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం.పారిశుధ్యం కోసం 2300 సిబ్బందితో పాటు, 960 మంది అదనపు సిబ్బంది నియామకం. కల్యాణకట్టలో భక్తుల తలనీలాల సమర్పణకు అందుబాటులో 1150 మంది క్షురకులు.గతంలో ఎన్నడూ లేని విధంగా 28 రాష్ట్రాల నుండి వచ్చిన 298 బృందాల ప్రదర్శనలు.- గరుడసేవ రోజున 20 రాష్ట్రాల నుండి వచ్చిన 37 బృందాలు సంప్రదాయ, ఆధ్యాత్మిక కళారూపాల ప్రదర్శన.భక్తులకు వైద్య సేవలు అందించేందుకు 60 డాక్టర్లు, 60 మంది పారా మెడికల్ సిబ్బంది. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 14 అంబులెన్స్ లు ఏర్పాటు.

ఈ సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య, జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సిఈ సత్య నారాయణ, తిరుమల ఏఎస్పీ శ్రీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గతం కంటే ఘనంగా.. దసరా మహోత్సవాలు

**- సామాన్య భక్తులకు సంతృప్తికరంగా అమ్మవారి దర్శనాలకు ఏర్పాట్లు**

**-రూ. 500 దర్శన టికెట్ రద్దు.. ఈ క్యూ లైన్ కూడా సామాన్యులకే**

**- వీఐపీ దర్శనాలను తగ్గించి సామాన్య భక్తులకే పెద్దపీట**

**- ఉదయం 7 గం. -9 గం. వరకు, మధ్యాహ్నం 3 గం. -5 గం. వరకు ప్రోటోకాల్ దర్శనాలు**

**- వృద్దులు, విభిన్న ప్రతిభావంతులకు ఇబ్బందిలేకుండా ప్రత్యేక ఏర్పాట్లు**

**- 1.8 కి.మీ. క్యూలైన్లలో ప్రతి 50 మీ.లకు క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో సమస్యను తెలిపేందుకు ఏర్పాట్లు**

**- దాదాపు 25 లక్షల మినరల్ వాటర్ బాటిళ్లను సిద్ధంగా ఉంచుతున్నాం**

**- మూలానక్షత్రం, విజయ దశమి రోజున నాలుగు క్యూ లైన్లలోనూ ఉచిత దర్శనం**

**- ఈ రెండు రోజుల్లో భక్తులకు ఉచితంగా లడ్డూ ప్రసాదం పంపిణీ**

**-4,000 మంది పోలీసులు, 500 సీసీ కెమెరాలతో పటిష్ట భద్రత ఏర్పాట్లు**

**-మంత్రుల బృందం సమన్వయ సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి**

విజయవాడ, ఎల్లో సింగం

గతం కంటే ఘనంగా దసరా మహోత్సవాలను నిర్వహిస్తామని.. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ వారికి సంతృప్తికరంగా అమ్మవారి దర్శనభాగ్యం కల్పించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.శుక్రవారం సాయంత్రం ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా మహోత్సవాలు-2025 ఏర్పాట్లపై మోడల్ గెస్ట్ హౌస్‌లో మంత్రుల బృందం.. అధికారుల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హెూంమంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఈవో వీకే శీనా నాయక్ తదితరులతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించారు. అధునాతన క్యూ లైన్లు, హెూల్డింగ్ ఏరియాలు, తాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్లు, భక్తుల భద్రత, స్నాన ఘాట్ల వద్ద ఏర్పాట్లు, ప్రసాదాల పంపిణీ, అన్న ప్రసాదం, కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు, ప్రోటోకాల్ దర్శన సమయాలు.. ఇలా వివిధ అంశాలపై చర్చించి.. వివిధ నిర్ణయాలు తీసుకున్నారు. గతేడాది 9 రోజుల్లో దాదాపు 13 లక్షల మంది వచ్చారని.. ఈసారి ఆ సంఖ్య 20 లక్షలకు చేరే అవకాశమున్న నేపథ్యంలో ముందు జాగ్రత్తగా చేస్తున్న ఏర్పాట్లపైనా సమీక్షించారు. సమావేశం అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దసరా మహోత్సవాల్లో సామాన్య భక్తులే ప్రాధాన్యంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా వీఐపీ, వీవీఐపీ దర్శనాలను తగ్గిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రోటోకాల్ పరిధిలోకి వచ్చే ప్రముఖులకు మాత్రమే అంతరాలయ దర్శనం



కల్పిస్తామని, రిఫరెన్స్ లేఖలపై వచ్చే వారు బంగారు వాకిలి నుంచే అమ్మవారిని దర్శించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఉదయం ఏడు నుంచి 9 గంటల మధ్య, సాయంత్రం మూడు నుంచి ఐదు గంటల మధ్య వీఐపీ దర్శనాలు ఉంటాయని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. శరన్నవరాత్రులు అన్ని రోజులు 500 రూపాయల దర్శన టికెట్‌ను రద్దు చేశామని, ఆ క్యూ లైన్ ను కూడా సాధారణ భక్తులకు వినియోగిస్తామని తెలిపారు. మూలా నక్షత్రం, విజయదశమి పర్వదినం రోజులలో ఎలాంటి టికెట్లు విక్రయించమని, పూర్తి ఉచిత దర్శనాలే ఉంటాయని, ఆయా రోజుల్లో భక్తులందరికీ లడ్డు ప్రసాదం ఉచితంగా అందజేస్తామని తెలిపారు.దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. శరన్నవరాత్రులు అన్ని రోజులు 500 రూపాయల దర్శన టికెట్‌ను రద్దు చేశామని, ఆ క్యూ లైన్ ను కూడా సాధారణ భక్తులకు వినియోగిస్తామని తెలిపారు. మూలా నక్షత్రం, విజయదశమి పర్వదినం రోజులలో ఎలాంటి టికెట్లు విక్రయించమని, పూర్తి ఉచిత దర్శనాలే ఉంటాయని, ఆయా రోజుల్లో భక్తులందరికీ లడ్డు ప్రసాదం ఉచితంగా అందజేస్తామని తెలిపారు. మూలా నక్షత్రం రోజున గౌరవ ముఖ్యమంత్రి అమ్మవారికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.స్త్రీ శక్తి పథకం అమలు చేయడం వల్ల భక్తుల సంఖ్య గత సంవత్సరం కంటే అధికంగా ఉండే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేశామని చెప్పారు. భక్తుల సంఖ్య గత సంవత్సరం కంటే అధికంగా ఉండే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేశామని చెప్పారు. 4000 మంది పోలీస్ యంత్రాంగం, వెయ్యి మంది రెవెన్యూ, వివిధ శాఖల ఉద్యోగులు, 3000 మంది పురపాలక ఉద్యోగులు దసరా ఉత్సవాల్లో బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. 500 సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేశామని, 24 డ్రోన్లను వినియోగిస్తున్నామని చెప్పారు. కృత్రిమ మేధ( ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సహాయంతో క్యూలైన్లను నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. 1.8 కి.మీ. క్యూలైన్ల లో ప్రతి 50 మీటర్లకు ఒక క్యూఆర్ కోడ్ ఉంటుందని, భక్తులు ఇబ్బందులు ఎదురైతే దాన్ని స్కాన్ చేసి తెలియజేస్తే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు అందరూ సహకరించాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కోరారు.సమావేశంలో ముఖ్య ఉత్సవాల అధికారిణి డి.భ్రమరాంబ, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్తమ్మతల్లి ఉత్సవాలకు అందరూ సన్నద్ధం కావాలి

- జిల్లా అధికారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మార్గనిర్దేశం
-ఆలయ వేడుకలకు వందేళ్లు..నభూతో అన్న రీతిలో జరగాలని ఆదేశం
-ఎక్కడా ఏ లోపం తలెత్తకూడదు... పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి
- విద్యుత్ అలంకరణలతో పాటు సాంస్కృతిక వైభవం వెలుగులీనాలి
- శోభాయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించాలి
- లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉంది..బందోబస్తు కట్టుదిట్టం చేయాలి
-పోలీస్, రెవెన్యూ, విద్యుత్, రహదారులు, భవనాలు, ఆర్టీసీ, వైద్య, ఆరోగ్య, దేవాదాయ శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలి
-హెలి కాప్టర్ రైడ్, లేజర్ షో ఉండడంతో ఏర్పాట్లు తదనుగుణంగా చేయాలని ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి ఎల్లో సింగం

ఉత్తరాంధ్రుల ఇలవేల్పు కొత్తమ్మతల్లి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వ పండుగగా నిర్వహించేందుకు వరుసగా రెండో ఏడాది సన్నద్ధం అవుతున్న వేళ సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ఉండేందుకు వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తనదైన మార్గ నిర్దేశం చేశారు. అమరావతిలోని వెలగపూడిలో సచివాలయం నుంచి జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఆలయ ఉత్సవాలకు వందేళ్లు పూర్తి అవుతుండడంతో అంగరంగ వైభవంగా ఈ సంబరాన్ని నిర్వహించాలని అన్నారు. చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన భక్తులతో పాటు పొరుగున ఉన్న ఒడిశా, ఛత్తీస్ గఢ్ నుంచి కూడా భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఇందుకు అనుగుణంగా క్యూలైన్ల ఏర్పాటు ఉండాలని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పండుగ కావడంతో ఎక్కడా ఎటువంటి లోపాలూ తలెత్తకుండా చూడాలని ఆదేశించారు . జాతర సందర్భంగా... బాలింతలు, చిన్నారులు వచ్చే అవకాశం ఉండడంతో వారికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, అలానే వృద్ధులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని స్పష్టం చేశారు. గతంలో పనిచేసిన విధంగా అదే స్ఫూర్తితో వేడుకలను విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజల మన్ననలూ అందుకునేందుకు వివిధ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో అంకిత భావంతో పనిచేయాలని అన్నారు.

**పనుల పర్యవేక్షణ తప్పనిసరి**

కొత్తమ్మ తల్లి ఉత్సవాల పనులను ప్రతిక్షణం పర్యవేక్షించాలని స్పష్టీకరణ చేశారు మంత్రి అచ్చెన్న. గతంలో వేడుకలు జరిగిన మాదిరిగానే ఈ సారి కూడా ఆలయ వేడుకలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉత్తరాంధ్రుల ఆత్మ గౌరవ ప్రతీకగా నిలిచే విధంగా ఉండాలని, ఎక్కడా అధికారులు అలసత్వం వహించవద్దని, ఉత్సవ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం తరఫున కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కలెక్టర్, ఎస్పీ లాంటి ఉన్నత స్థాయి వ్యక్తులతో తాను ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నానని, ఈ ప్రాంత ఖ్యాతిని పెంచే విధంగా ఈ సారి హెలి కాప్టర్ రైడ్ (కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చొరవతో), అలానే లేజర్ షో లు నిర్వహిస్తున్నామని, వాటికి సంబంధించి కూడా సాంకేతిక సంబంధిత విషయాలపై ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, భారీ సంఖ్యలో ఈ రెండు కార్యక్రమాలకూ ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున తొక్కిసలాటకు తావు లేకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని పదే పదే మౌఖిక ఆదేశాలు ఇస్తూ వచ్చారు.

**ప్రజలకు అసౌకర్యం కలగకుండా సమర్థవంతంగా పనిచేయాలి**

కొత్తమ్మ తల్లి ఉత్సవాలకు ఎటువంటి నిధుల సమస్య లేదని, ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో పారిశుద్ధ్య పనులు, తాగునీటి ఏర్పాటు, అత్యవసర సేవలకు సంబంధించి అంబులెన్స్ సర్వీసులు, ఫైరింజన్ సర్వీసులు ఉంచాలని అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో తాగునీరు పంపిణీకి ఏర్పాటు చేయాలని, క్యూ లైన్ల క్రమబద్ధీకరణకు కూడా స్వచ్ఛంద సేవా సంస్థల కార్యకర్తలను పోలీసు వర్గాలకు అనుసంధానంగా ఉంచి, భక్తులకు ఇబ్బంది రాకుండా చూడాలని అన్నారు. ఎక్కువ సేపు క్యూలైన్లలో భక్తులు నిరీక్షించకుండా ఉండేందుకు తగు ఏర్పాట్లు చేస్తూ, అమ్మవారి దర్శనం సుగమం అయ్యేందుకు ఉన్న అన్ని అవకాశాలూ ముందుగానే పరిశీలించి అందుకు తగ్గ విధంగా పోలీసు యంత్రాంగం పనిచేయాలని ఆదేశాలు ఇచ్చారు.

**సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అధిక ప్రాధాన్యత**

జిల్లా అధికారులంతా పరస్పర సమన్వయంతో పనిచేసి మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాలను పగడ్బందిగా నిర్వహించాలని సూచించారు. అలానే ఉత్సవాలలో భాగంగా మన సంస్కృతినీ, కళా వైభవాన్నీ చాటే విధంగా శోభాయాత్రను నిర్వహిద్దామని అన్నారు. వీటితోపాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, గ్రామీణ క్రీడా పోటీల నిర్వహణ కు సంబంధించి అన్ని ఏర్పాట్లూ చేయాలని, సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా చేరవేయాలని సూచించారు, అదేవిధంగా ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపడుతూ, ఉత్సవం అన్నది మరోసారి, ఇంకోసారి చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అలానే ఎక్కడికక్కడ వైద్య బృందాలు ఏర్పాటు చేయాలని, వృద్ధులకూ, వికలాంగులకూ, చిన్నారులకూ, గర్భిణులకూ ఏ ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టి, వివిధ విభాగాల అధికారుల పరస్పర సమన్వంతో పనిచేయాలని పిలుపు ఇచ్చారు.

# గొల్లపూడి ఎగ్జిబిషన్ పనులు పర్యవేక్షించిన

## విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యుడు ఎంపీ కేశినేని శివనాథ్..



విజయవాడ, ఎల్లో సింగం

విజయవాడ ఉత్సవ్ లో భాగంగా గొల్లపూడి సమీపంలోని మైదానంలో చేపట్టిన ఎగ్జిబిషన్ ఏర్పాట్లను విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యుడు, ఎంపీ కేశినేని శివనాథ్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈవెంట్ నిర్వహిస్తున్న శ్రేయాస్ నిర్వహకులు, ఎన్డీయే కూటమి నేతలతో కలిసి గ్రౌండ్ లో జరుగుతున్న పనులు పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. 12 ఏళ్ల తర్వాత నగరంలో ఎగ్జిబిషన్ మొదలు కానుండటంతో ప్రజలు ఎక్కువగా వస్తారని, అందుకు తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లుతో సిద్దంగా వుండాలన్నారు. శ్రేయాస్ శ్రీనివాస్ గ్రౌండ్ లో జరుగుతున్న పనులను ప్లానింగ్ పేపర్ పై ఎంపీ కేశినేని శివనాథ్ కి వివరించారు.దసరా ఉత్సవాల్లో భాగంగా తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి తరలివచ్చే భక్తులకు ఆధ్యాత్మికతతో పాటు ఆహ్లాదకరం పంచడానికి దాదాపు 12 ఏళ్ల తర్వాత ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్ ను అడ్డుకునేందుకు సైకో మనస్తత్వం కలిగిన వైసిపి నేతలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారనిప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. 12 ఏళ్ల తర్వాత నగరంలో ఎగ్జిబిషన్ మొదలు కానుండటంతో ప్రజలు ఎక్కువగా వస్తారని, అందుకు తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లుతో సిద్దంగా వుండాలన్నారు. శ్రేయాస్ శ్రీనివాస్ గ్రౌండ్ లో జరుగుతున్న పనులను ప్లానింగ్ పేపర్ పై ఎంపీ కేశినేని శివనాథ్ కి వివరించారు.దసరా ఉత్సవాల్లో భాగంగా తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి తరలివచ్చే భక్తులకు ఆధ్యాత్మికతతో పాటు ఆహ్లాదకరం పంచడానికి దాదాపు 12 ఏళ్ల తర్వాత ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్ ను అడ్డుకునేందుకు సైకో మనస్తత్వం కలిగిన వైసిపి నేతలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ కేశినేని శివనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 22 ఎగ్జిబిషన్ ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఎంపీ తెలిపారు. విజయవాడ వాసులతో పాటు, భక్తులు ఎగ్జిబిషన్ ను సందర్శించి, ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించేలా ఏర్పాట్లు వుండాలని ఎంపీ సూచించారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 22 ఎగ్జిబిషన్ ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఎంపీ తెలిపారు. విజయవాడ వాసులతో పాటు, భక్తులు ఎగ్జిబిషన్ ను సందర్శించి, ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించేలా ఏర్పాట్లు వుండాలని ఎంపీ సూచించారు.ఈ కార్యక్రమంలో గొల్లపూడి పార్టీ అధ్యక్షుడు బాల కోటేశ్వరరావు (నారద), ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కుల రఘురామరాజు, గొల్ మైలవరం బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ నూతలపాటి బాలకోటేశ్వరరావు, గొల్లపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్రా వాసు, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు గూడపాటి పద్మశేఖర్, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్లమూడి చలపతిరావు, టిడిపి నాయకులు వడ్లమూడి జగన్ మోహన్ రావు లతో తదితరులు పాల్గొన్నారు.

# పితృవారోత్సవాల సందర్భంగా

## హనుమాన్ కళా సమితి భక్తులకు అన్నప్రసాదాలు




పి, హనుమంతరావు చౌదరి హనుమాన్ కళా సమితి అధ్యక్షుడు ,,,,,కార్యదర్శి పి లక్ష్మి పద్మాచౌదరి,రాజవిహార్ పాత బస్ డిపో అంబేద్కర్ బవనంవెనుక వెలసిన, రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో పూజలు నిర్వహించి ఆ అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని, పితరుల జ్ఞాపకార్థం, భక్తులకు అన్నప్రసాదాలు పంచి పెట్టడం జరిగింది, మన వంశీకులు పితరులు ,పితృ వారోత్సవం సందర్భంగా మనము వారి పేరున ఏదైనా చేస్తే వారి ఆత్మకు శాంతి కలిగి మనలను ఆశీర్వదిస్తారని సంవత్సరానికి ఒకసారి వచ్చే పితృవారోత్సవాలు,15 రోజులలో ఏదో ఒక రోజు వారిని తలచుకొని వారి పేరున ,భక్తులకు ,పేదలకు ఏదైనా సహాయం చేస్తే వారు మనలను చల్లగా ఆశీర్వదిస్తారనిపితృ వారోత్సవం సందర్భంగా మనము వారి పేరున ఏదైనా చేస్తే వారి ఆత్మకు శాంతి కలిగి మనలను ఆశీర్వదిస్తారని సంవత్సరానికి ఒకసారి వచ్చే పితృవారోత్సవాలు,15 రోజులలో ఏదో ఒక రోజు వారిని తలచుకొని వారి పేరున ,భక్తులకు ,పేదలకు ఏదైనా సహాయం చేస్తే వారు మనలను చల్లగా ఆశీర్వదిస్తారని మన సంస్కృతి సంప్రదాయాలలో భాగ ంగా, మనకు మన పెద్దలు,వారసులు,పూర్వీకులు నేర్పిన,సంప్రదాయములను మరచిపోకుండా భావితరాల వారికి తెలియజేస్తూ దేవాలయాలలో పూజలు నిర్వహించి అక్కడ భక్తులకు పేదలకు ఏదైనా మనకు చేతనైనంతగా వారికి మనము ఏదైనా ఇస్తే అది మన కు మేలు జరుగుతుంది అని ప్రతి ఒక్కరం మన ఆచారాలను పాటించాలని అన్ని ప్రసాదాల కన్నా అన్న ప్రసాదం గొప్పదని అన్నారు పి హనుమంతరావు చౌదరి దంపతులు కోరారు

# రాష్ట్రంలోని ఉల్లి రైతులకు శుభవార్త

**- హెక్టారుకు 50 వేలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయం**
**- ఉల్లి రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు**

అమరావతి, ఎల్లో సింగం
రాష్ట్రంలో ఉల్లి ధరలు పతనం కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శుక్రవారం సీఎం క్యాంప్ ఆఫీస్ వద్ద మీడియా తో మాట్లాడుతూ ఉల్లి పంట పండించిన రైతులకు హెక్టారుకు రూ.50,000 ఆర్థిక సాయం అందజేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై సుమారు రూ.100 కోట్లు అదనపు భారం పడనుందని అన్నారు. కర్నూలు ఖరీఫ్ సీజన్ లో 45,278 ఎకరాల్లో ఉల్లి పంట సాగు చేసారని, 24, 218 మంది రైతులు లబ్ధిపొందుతున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ చర్యకు రాష్ట్రవ్యాప్తంగా రైతులు స్వాగతం పలుకుతున్నారని పేర్కొన్నారు. పంటకు ధర పలికినప్పుడే ఉల్లిని విక్రయించాలని రైతులకు మంత్రి సూచించారు. మార్కెట్లో సమయానుసారం ధరలు లభించే వరకు రైతులు సహనంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఆర్థిక సాయం రైతులకి తక్షణ ఉపశమనం లభిస్తుందన్నారు. 2016లో ఉల్లి ధరలు పడిపోతే 7723 మంది రైతులనుండి 2.77 లక్షల క్వింటాళ్ళు కొనుగోలు చేసి 7 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని, 2018లో మరొక సారి 9740 మంది రైతుల నుండి 3.48 లక్షల క్వింటాళ్ళ ఉల్లి కొనుగోలు చేసి 6.45 కోట్లు చెల్లించామని తెలిపారు. జగన్ హయాంలో 2020 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వంలో ఉల్లి ధరలు పడిపోతే, నామ మాత్రంగా క్వింటాకి రూ.770/-లు మద్దతు ధర ప్రకటించి, ఏ ఒక్కరి దగ్గరా ఉల్లి కొనుగోలు చేయకుండా, కేవలం 250 మంది రైతుల దగ్గర 75 లక్షలు ఇచ్చి ఉల్లిని కొని రైతులని నిండా ముంచారని మండిపడ్డారు. రైతుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి తమ ప్రభుత్వానికి ప్రాధాన్యతమని ఆయన అన్నారు. రైతుల శ్రమకు గౌరవం కల్పించేందుకు, వారికి న్యాయమైన ధరలు లభించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వర్షాభావం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు భరోసా కల్పించే విధంగా పంటలకు కొనుగోలు ధరలు తగ్గితే ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతులకు అండగా నిలబడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి, వారిని ఆర్థికంగా బలపరిచే విధంగా పలు సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలు తీసుకొస్తోందని అన్నారు. కేవలం మాటలకే పరిమితమైపోయిన గత ప్రభుత్వం మాదిరి కాకుండా, మా



ప్రభుత్వం రైతులకు సాక్షాత్కారమైన లాభాలను అందజేస్తుందని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడం తమ ప్రభుత్వ ధ్యేయమని, భవిష్యత్తులో కూడా మరింత బలమైన విధానాలతో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## జిందాల్ నిర్వాసితుల ఫిర్యాదు పై హైదారాబాద్ లో కమీషన్ విచారణ

### హాజరు అయిన మీాజ రఘు రాజు

జిందాల్ నిర్వాసితులు తమ భూముల హక్కుల కోసం జాతీయ గిరిజన కులాల కమిషన్ వద్ద ఫిర్యాదు చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ సమీపంలోని దిలు?శ అతిథిగృహంలో విచారణ జరిగింది. విచారణకు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ దాట్ల కీర్తి, తహసీల్దార్ D.శ్రీనివాసరావు హాజరయ్యారు. అయితే, జిల్లా కలెక్టర్ హాజరు కావలసినప్పటికీ రాకపోవడంపై కమిషన్ అసహనం వ్యక్తం చేసింది. ఇది గిరిజన హక్కులు, మానవ హక్కులకు సంబంధించిన అత్యంత ప్రాధాన్యమైన అంశమని, ఇలాంటి సందర్భంలో జిల్లా కలెక్టర్ గారు హాజరు



కావడం అవసరమని కమిషన్ స్పష్టం చేసింది. ఈ విచారణ సందర్భంగా కమిషన్ జిందాల్ నిర్వాసిత రైతుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించింది. విచారణకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తో పాటు రైతులు దేవావరపు శ్రీరాములు, బంగారు వెంకటరమణ, జోగారావు, ఈశ్వరరావు, దేముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ, "కమిషన్ రైతుల సమస్యలను సానుభూతితో పరిశీలిస్తోంది. త్వరలోనే రైతులకు అనుకూలమైన నిర్ణయం వస్తుందని నమ్మకం ఉంది" అని పేర్కొన్నారు.

## వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం అందచేసిన మంత్రి సవితమ్మ



పెనుకొండఎల్లో సింగం
పెనుకొండ మండలం ఆడదాకులపల్లి గ్రామానికి చెందిన రవీంద్రనాయక్, లతాబాయిల ఇద్దరు కుమారులు సరస్వతీ పుత్రులే.. రవీంద్రనా యక్ లారీ డ్రైవర్గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. పెద్ద కుమారుడు డేనియల్ నాయక్ ఇప్పటికే వైద్య విద్యను దాతల సహాయం పొంది విద్యనభ్యసిస్తున్నాడు. ఇప్పుడు రెండో కుమారుడు సంతోష్ నాయక్ ఎంబీబీఎస్ సీటు సాధించాడు.. కళాశాల ఫీజు చెల్లిం చినా వసతి ఖర్చులు చెల్లించలేని స్థితిలో తల్లిదండ్రులు ఉన్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ గారు %వా==% చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారికి 30,000 ఆర్థిక సహాయం అందచేసారు. ఈ సందర్భంగా పెనుకొండలోని క్యాంపు కార్యాలయం నందు వారి తల్లిదండ్రులకు ట్రస్ట్ డైరెక్టర్ లు ,నాయకులు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేశారు... కార్యక్రమంలో యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేసవయ్యా , సీనియర్ టిడిపి నాయకులు నారాయణ స్వామి, గుట్టురు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ కన్వీనర్ ప్రసాద్, కుపేంద్ర %వా==% చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ నాగార్జున డైరెక్టర్లు, నీరు గంటి చంద్రశేఖర్,రామాంజనేయులు, బాబుల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు...

## గుంటూరు నగరంలో కలుషిత త్రాగునీటి సరఫరా జరిగితే సంబంధిత అధికారులదే భాధ్యత

**- సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు**
**- త్రాగునీటి సరఫరా పర్యవేక్షణకు డిఈఈల ఆధ్వర్యంలో 6బృందాలు**
**- ఏఎన్ఎంల ద్వారా ఇంటింటి సర్వే, ముందస్తు జాగ్రత్తలపై అవగాహన**
**-జిల్లా వైద్యశాఖ సమన్వయంతో అవసరమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు**
**-శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

గుంటూరు, ఎల్లో సింగం
గుంటూరు నగరంలో భారీ వర్షాల వలన త్రాగునీరు, దోమల వలన వ్యాప్తి చెందే వ్యాధుల నియంత్రణకు ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం



కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో తరుచుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా త్రాగునీరు, దోమల ద్వారా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్నందున వాటి నియంత్రణకు నగరపాలక సంస్థ అధికారులు ముందస్తు చర్యలు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఆదేశించారు. ప్రధానంగా నీరు, దోమల వలన వ్యాప్తి చెందే వ్యాధులతో సంబందం ఉన్న రోగుల వివరాలను జిజిహెచ్, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కెంద్రాల నుండి సేకరించి, ప్రతి రోజు మధ్యాహ్నం 12 గంటలకు, సాయంత్రం 6 గంటలకు నివేదిక ఇవ్వాలని సిఎంఓహెచ్ ని ఆదేశించారు. అలాగే ఏఎన్ఏం ల ద్వారా రోగుల ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో ప్రజలకు కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని, వ్యక్తిగత పరిశుభ్రత, మరుగుదొడ్లు వినియోగించిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవడం పై అవగాహన కల్గించాలన్నారు. ఎమినిటి కార్యదర్శులు, ఏఈలు, డిఈఈలతో 6 బృందాలుగా ఏర్పడి పైప్ లైన్లు, పబ్లిక్ ట్యాప్ లను తనిఖీ చేయాలని, నీటి సరఫరా సమయంలో క్లోరిన్ శ్యాంపిల్స్ సేకరించాలన్నారు. నగరంలోని అన్ని రిజర్వాయర్లను శుభ్రం చేయడం, పైప్ లైన్లు చెక్ చేసి ఎక్కడైనా లీకులు గుర్తిస్తే తక్షణం మరమత్తు, డ్రైన్లలో పైప్ లైన్లు ఉంటె షిఫ్ట్ చేయడం, టెయిల్ ఎండ్ పాయింట్ల వద్ద క్లోరిన్ చెక్ చేయడం, అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. జిఎంసి కాల్ సెంటర్ కి అందే నీటి కలుషిత ఫిర్యాదులపై యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఎస్ఈని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్లు నగరంలో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య, త్రాగునీటి సరఫరా పనులను పర్యవేక్షణ చేయాలని, ర్యాండమ్ గా అదనపు కమిషనర్ పరిశీలన చేయాలని ఆదేశించారు. కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## భూములపై నివేదిక సమర్పించాలి

గుంటూరు, ఎల్లో సింగం
భూములపై ముఖ్యంగా మంగళగిరి నియోజకవర్గంలో భూములపై పూర్తి వివరాలుతో నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత ప్రాజెక్టులకు, కొత్త ప్రాజెక్టులకు అవకాశాలు ఉన్నాయని అందుకుగాను ప్రభుత్వ, ప్రైవేట్ భూములు, దేవాదాయ, వక్ఫ్ భూములు, ఆక్రమణలకు గురైన భూములు, అభ్యంతరాలు కలిగిన భూములు తదితర భూములపై నివేదిక అందజేయాలన్నారు. జిల్లా టిడ్కో నిర్మిస్తున్న గృహాలు, టిడ్కోకు ఇంకా అవసరం మేరకు కేటాయింపుకు, సి.ఆర్.డి.ఏ కు ప్రతిపాదిత రైల్వే లైన్ వంటి అంశాలను విశ్లేషించాలని సూచించారు. మంగళగిరి రహదారి భూముల వివరాలను కూడా పొందుపరచాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సిన్హా, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి.నాగ సాయి కుమార్, టిడ్కో పర్యవేక్షక ఇంజనీర్ ఉమా శంకర శాస్త్రి, మంగళగిరి నగరపాలక సంస్థ అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# పశువైద్యుల నియామక భర్తీని పాతరేసిన వైసీపీ

**- 2017, 2018 కాలంలో చంద్రబాబు చొరవతో స్థానాలను భర్తీ చేశామన్న మంత్రి అచ్చెన్నాయుడు**

**- గత ఐదేళ్లలో పశుసంవర్ధక శాఖ అభివృద్ధి కుంటుపడిందని మండిపాటు**

**- పశువైద్య విద్యార్థుల స్టైఫండ్ పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిది**

**- రాష్ట్రంలో పాడి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేదు.. గ్రామ స్థాయిలో వెటర్నరీ అసిస్టెంట్లు సేవలందిస్తున్నారు**

**- త్వరలోనే వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి ప్రణాళిక**

**- పశుపోషణ ద్వారా మెరుగైన ఆర్థిక జీవితం సాధ్యమవుతుందని వెల్లడించిన మంత్రి అచ్చెన్న**

అమరావతి, ఎల్లో సింగం

వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాల పాటు పశు సంవర్ధక శాఖకు తాళాలు వేసి పశువైద్యుల నియామక భర్తీకి సంబంధించి ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని, పాడి రైతులు, పశువుల సంరక్షణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. శుక్రవారం అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ 2014-2019 సమయంలో సీఎం చంద్రబాబు చొరవతో పశువైద్యుల నియామక భర్తీకై నోటిఫికేషన్ ఇచ్చి 2017 సంవత్సరంలో 303, 2018లో మరొక నోటిఫికేషన్ ఇచ్చి 223 వెటర్నరీ డాక్టర్స్ పోస్టులు బర్తీ చేశామని తెలిపారు. 2024 ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఎన్ని పోస్టులు ఖాళీ ఉన్నాయి, ఎలా రిక్రూట్ చేయాలనేది ఆర్థిక శాఖకు నివేదిక అందచేశామని, ఆదేశాలు రాగానే ఖాళీగా ఉన్నటువంటి పశువైద్య డాక్టర్ల పోస్టులకు నోటీఫేకషన్ ఇచ్చి భర్తీ చేస్తామన్నారు. అప్పటివరకు రాష్ట్రంలో పశు వైద్యానికి ఇబ్బందులు ఎదుర్కొకూడదని ప్రత్యాహ్నయంగా గ్రామస్థాయిలో దాదాపుగా 6137 మంది వెటర్నరీ అసిస్టెంట్స్ చే వైద్యసేవలు అందచేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పశువైద్యుడు లేడనే మాట రాకుండా, పశు వైద్యానికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లను చేశామని, ప్రస్తుతానికైతే ఏ సమస్య లేకుండా చర్యలు చేపట్టామని తెలియజేశారు. పశుసంవర్ధక సహాయకులు గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రాల్లో చురుగ్గా పనిచేస్తున్నారని, అందుబాటులో ఉన్న పశువైద్యుల సాంకేతిక మద్దతుతో సేవలు అందిస్తున్నారని అన్నారు.

**వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ల ఖాళీలు భర్తీకి ప్రణాళిక**

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ల 293 ఖాళీలు భర్తీ చేసేందుకు 258 పోస్టులను నిర్ధారించి ఆర్థిక శాఖకు ప్రతిపాదించడం జరిగిందని మంత్రి అచ్చెన్న తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని 24.84 కోట్లతో ప్రతిపాదనలు సత్వరమే చేపట్టాలని ఆర్థిక శాఖకు తెలియజేశామని, ఆదేశాలు రాగానే రిక్రూట్మెంట్ చేస్తామని అన్నారు. అదేవిధంగా తిరుపతిలోని వెంకటేశ్వర పశువైద్యశాలలో అండర్ గ్రాడ్యుయేషన్ , పీజీ, పిహెచ్డి విద్యార్థులకు అందచేసే స్టైఫండ్ చివరిసారిగా 2013 వ సంవత్సరంలో పెంచడం జరిగిందని, పది సంవత్సరాల తర్వాత కూటమి ప్రభుత్వంలోనే ఇటీవలే ఈ మూడు విద్యార్థులకు స్టైఫండ్ కూడా పెంచడం జరిగిందన్నారు. ప్రస్తుతం యూజీ విద్యార్థులకు 7000 నుంచి 10,500 , పీజీ వాళ్లకు 9000 నుండి 13,500 , పీహెచ్డీ వాళ్లకి 10,000 నుండి 15,000 రూపాయలకు పెంచి వారి చదువుకి ఇబ్బంది లేకుండా చేశామని తెలిపారు.




రాష్ట్రంలో కొన్ని పశువైద్యశాలలు మరమ్మత్తులకు గురయ్యాయని, కొన్ని చోట్ల ప్రైవేట్ బిల్డింగులలో హాస్పిటల్స్ నిర్వహిస్తున్నారన్న విషయం తన దృష్టికి వచ్చిందని మంత్రి అచ్చెన్న తెలిపారు. ఆధునీకరణ చేయాల్సిన పశు హస్పిటల్స్ ఎన్నో గుర్తించి, 434 పశు హాస్పిటల్స్ కి భవనాలు అవసరమని ఇందుకు ఆర్ ఐ డీఎఫ్ కింద, నాబార్డ్ కి ప్రతిపాదనలు పంపించామని, త్వరితగతిన అనుమతులు పొంది పనులు పూర్తిచేస్తామని తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గంలోని తాళ్లపూడి మండలంలో పశువులు వింత వ్యాధితో చనిపోతున్నాయన్న సమాచారం తెలిసిన వెంటనే అప్రమత్తమై అధికార యంత్రాంగంతో మాట్లాడామని, 7 పశువులు చనిపోయాయని, సాంపిల్స్ కలెక్ట్ చేసామని తెలిపారు. వ్యాధి ఎలా సోకుతుందో అందుకు కారణాలు అన్వేషించి నివారణ చర్యలు చేపడతామని మంత్రి అచ్చెన్న హమీ ఇచ్చారు. 2014-2019 సమమంలో 3 నెలలకొకసారి పశు వులకు ఇచ్చే వ్యాక్సిన్ ను, ప్రతి నెల గ్రామాలలో నిర్వహించే పశు వైద్య శిబిరాలు, దాణా అందచేత వైసీపీ హయాంలో నిలిపివేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినాక మళ్లీ ఈ సదుపాయాలను పాడి రైతులకు అందచేస్తూ పాడిపరిశ్రమ అభివృద్ధిని గాడిన పెడుతున్నామని మంత్రి అచ్చెన్న తెలిపారు. ప్రతి కుటుంబం పశు పోషణను ప్రోత్సహించాలని దాని వలన ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అన్నారు.

# పశువైద్య కేంద్రాలలో వైద్యుల పోస్టులను భర్తీ చేయాలి

## అసెంబ్లీ లాబీలో ప్రసంగిస్తూ ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి నియోజకవర్గంలో తెర్లాం, రామభద్రపురం, బాడంగి మండలాలలో ఉన్న పశువైద్య కేంద్రాలలో వైద్యాధికారుల పోస్టులు ఖాళీగా ఉండటం వలన ఆయా గ్రామాలలో పాడి రైతులకు మెరుగైన పశువైద్య సేవలు అందడంలేదని బొబ్బిలి ఎమ్మె ల్యే బేబినాయన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే,వైద్య విద్యార్థుల స్టయిఫండ్ ను పెంచాలనే వారి అభ్యర్థ నను సంబంధిత మంత్రి పరిశీలించాల ని ఎమ్మెల్యే బేబినాయన కోరారు. బొబ్బి లి నియోజకవర్గం పరిధిలో చాలా పశు వైద్య కేంద్రాలు శిథిలావస్థలో ఉన్నాయ ని వాటికి నూతన భవనాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బేబినాయన ప్రభు త్వాన్ని కోరారు. బొబ్బిలి మున్సిపాలిటీ లో వార్డు సచివాలయాలలో రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల న మున్సిపాలిటీలో పశు సంపద ఎక్కు వగా ఉన్నప్పటికీ, పాడి రైతులు సబ్సిడీ పై పశుదాణా, పశుగ్రాస విత్తనాలు పొం దలేకపోతున్నారని అన్నారు. మున్సిపా లిటీ పరిధిలో రైతుసేవా కేంద్రాలు ఏర్పా టు చేసి పశుసంవర్ధక సహాయకులని నియమించి, పాడి రైతులకు కావలసిన సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వా న్ని కోరారు. గతంలో టీడీపీ ప్రభుత్వం పాడి రైతులకు క్షీరసాగర, సునందని వంటి పథకాల ద్వారా సబ్సిడీపై పశు దాణా, సైలెజ్ (పచ్చగడ్డి), టీఎంఆర్ మొదలైనవి అందించామని,వాటి సర ఫరాలను పునరుద్ధరించాలని ఎమ్మెల్యే బేబినాయన అభ్యర్థించారు.




# కొండలమ్మ అమ్మవారి దసరా ఉత్సవ వేడుకల కార్యక్రమం ఏర్పాట్లు



గుడ్లవల్లేరు, ఎల్లో సింగం న్యూస్

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు, వేమవరం గ్రామములో వేంచేసియున్నశ్రీకొండలమ్మ అమ్మవారి దేవస్థానమునకు ధర్మకర్తలమండలి సమావేశ ము చైర్మన్ ఈడే వెంకట విష్ణుమోహనరావు అధ్యక్షత న దసరా ఉత్సవ వేడుకల కార్యక్రమం ఏర్పాట్లుపై తీసుకోవలసిన చర్యలు గురించి కార్యనిర్వహణా ధికారి ఆకుల కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు తూము రాజ్యలక్ష్మీ, గుడ్లవల్లేటి వాణి, ముంగం ఆంజనేయులు, కళ్ళేపల్లి సుగుణ శేఖర్,మన్నెం వీర నాగేంద్రరావు, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, నూతలపాటి లక్ష్మీ పావని మరియు ఎక్స్- అఫీషియో మెంబర్ రుద్రపాక శరశ్చ%ా%ద్ర శివ సంతోష్ శర్మ లు హాజరైనారు. సదరు సమావేశం నందు ది.22.09.2025 నుండి దసరా మహెూత్సవములు ప్రారంభం కావున దేవస్థానంలో జరపవలసిన ఏర్పాట్లు గురించి, ప్రభుత్వ అధికారులు మరియు రాజకీయ ప్రముఖలను ఆహ్వానించుట గురించి మరియు భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా పారిశుధ్యం, అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేయుట గురించి చర్చించారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచురించవలసినదిగా కోరుచున్నాము.




# ప్రత్తిపాటి'నీ కలిసిన విద్యుత్ ఉద్యోగులు

**- సిఎస్ హామీ అమలు చేయాలి**

**-ప్రభుత్వాన్ని మెప్పించి సాదిద్దాం**

ఎల్లో సింగం న్యూస్

ప్రస్తుతం పనిచేస్తున్న ఒప్పంద విద్యుత్ కార్మికులను పర్మినెంట్ చేసేలా , థర్డ్ పార్టీ నియామక విధానం రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ తనను కలిసిన ఒప్పంద విద్యుత్ ఉద్యోగులకు హామీ ఇచ్చారని రాష్ట్ర అధ్యక్షులు ఉప్పిట్ బాలరాజు శుక్రవారం తెలిపారు. ఈ మేరకు త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం అందించ నున్నట్లు తెలిపారు. ఇటీవల విజయవాడ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె .విజయానంద ఇచ్చిన హామీలు అమలు పరిచేలా చూడాలని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి నీ ఒప్పంద విద్యుత్ ఉద్యోగులు కోరారని తెలిపారు. ప్రభుత్వాన్నీ మెప్పించి సమస్యలు పరిష్కారం కోసం శాంతి యుతంగా కృషి చేయాలని,అలాగే సమాచార హక్కు చట్టం ద్వారా సమస్యలు పరిష్కారానికి మార్గాలు ఉన్నాయని ప్రత్తిపాటి వివరించినట్లు తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ ఉద్యోగుల యూనియన్ లతో కలసి పనిచేస్తామని చెప్పారు. ఉద్యోగులు ఎవరైనా ప్రజలకు సహ చట్టం పై అవగాహన కల్పిస్తున్న ఫోరమ్ ఫర్ ఆర్టీఐ లో చేరి స్వచ్ఛందంగా పని చేయ వచ్చని,ప్రభుత్వం చేయవలసిన పనిని ఒక సంస్థ గా ముందుకు వచ్చి పని చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు అవగాహన కల్పించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలుసుకొని తమ సంస్థ ద్వారా జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని బాలరాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్టీఐ రాష్ట్ర ఎంప్లాయిస్ అధ్యక్షులు ఎం.సుధాకర్, తిరుపతి జిల్లా అధ్యక్షులు గుణ శేఖర్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



# ఆర్డిటి అనంత పేదలకు వరప్రసాదిని

**- పార్టీలకు, కులాలకు, మతాలకుఅతీతం గా పేదల అభ్యున్నతికి ఆర్డిటి సేవలు**

**- ఆర్డిటి సంస్థకు తక్షణం కేంద్రప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ మంజూరయ్యేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపాలని అసెంబ్లీలో కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**- ఆర్డిటి సంస్థ ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర అసెంబ్లీలో పేదల పక్షాన తొలి రోజే గళం వినిపించిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.**



అనంతపురం / ఎల్లో సింగం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) ఒక గొప్ప వరప్రసాదం .పేదల పాలిట కల్పవృక్షం ఈ సంస్థ. ఈ ఆర్ డి టి సంస్థ పార్టీలకు ,మతాలకు ,కులాలకు అతీతంగా పేదల సంక్షేమాభివృద్ధికి కోసం పనిచేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో పేద మహిళా అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తోంది. ఈ సంస్థ ద్వారా విద్యారంగంలో పేద విద్యార్థుల ఉన్నత విద్యకు, క్రీడారంగంలో గ్రామీణ ప్రాంతాల్లోనీ నిరుపేద కుటుంబాల్లోని యువ క్రీడాకారులకు ,వైద్య రంగంలో నిరుపేదలకు మరీ ముఖ్యంగా మహిళాభివృద్ధి కోసం ఎన్నో సేవలు అందిస్తోంది. ఈ సంస్థ ద్వారా ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాల్లోని 3891 గ్రామాల్లో సుమారు 4. 50 లక్షల కుటుంబాలకు వివిధ సేవలు అందిస్తోంది. ప్రభుత్వంతో పాటు ఈ సంస్థ మినీ ప్రభుత్వం లాగా ప్రజలకు చేసిన సేవలు లక్షలాదిమంది ప్రజల అభిమానాన్ని ఈ సంస్థ చూరగొందనీ చెప్పవచ్చు. ఎస్సీ ,ఎస్టీ కాలనీలో పేదలకు ఇళ్ల నిర్మాణం ,పేద విద్యార్థుల కోసం పాఠశాలలభవనాల నిర్మాణం పేద విద్యార్థులకు విద్యాభివృద్ధి గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపుకు చెరువులు ,కుంటలు ,చెక్ డ్యాంల నిర్మాణం,రైతులకు పండతోటల పెంపకం , తుంపర సేద్యంతో పాటు బాగా వెనుకబడిన గ్రామాలకు రహదారుల నిర్మాణాన్ని చేపట్టింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మూడు ప్రధాన హాస్పిటల్స్ ను నిర్మాణం చేపట్టి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తోంది. ఈ ఆర్ డి టి సంస్థ ద్వారా నిర్మాణం చేపట్టిన హాస్పిటల్ లో సుమారు 8.50 లక్షల అవుట్ పేషెంట్స్ కు సుమారు 60 వేల మంది ఇన్ పేషెంట్స్ కు నిత్యం వైద్య సేవలు ఉచితంగా వైద్యం అతి తక్కువ ధరకే మెడిసిన్స్ అందిస్తోంది. సుమారు 15 వేల మందికి సర్జరీ వైద్యం ,మరో 15వేల మంది మహిళలకు డెలివరీలు చేపట్టింది. ఈ సంస్థలో సుమారు 3వేల మందికి పైగా ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఆర్డిటి సంస్థ ద్వారా క్రీడారంగంలో యువ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి క్రీడా శిక్షణతో రాష్ట్ర ,దేశ, అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రాంతానికి చెందిన ఎంతో మంది గ్రామీణ ప్రాంతపు యువ క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడం వలన వీరు వివిధ రంగాలలో అత్యంత ప్రతిభను చాటి మన రాష్ట్ర ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తున్నారు. ఇటువంటి గొప్ప ఆర్డిటి సంస్థకు కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకుండా కేంద్రప్రభుత్వం ఆంక్షలు విధించింది. అయితే పేదల కోసం నిస్వార్ధంగా పనిచేస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ మంజూరయ్యేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎఫ్ సి ఆర్ ఏ మంజూరయ్యేలా న్యాయం చేయాలని ప్రత్యేకంగా విన్నవించుకుంటున్నాను. కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ అనుమతి వస్తే ఆర్డిటి సంస్థ ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాల్లో ఉన్న ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ అసెంబ్లీ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని ,రాష్ట్ర ప్రభుత్వాన్ని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు.

# జిల్లాలో స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలి

**- ప్రభుత్వ సేవలపై ప్రజల సాను కూల అవగాహన పెరగాలి**

**- గ్రీన్ సత్యసాయి జిల్లాగా తీర్చిదిద్దాలి**

**-జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్**



పుట్టపర్తి: ఎల్లో సింగం

జిల్లాలో మూడవ శనివారం చేపట్టే స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించి విజయవంతం చేయాలని... గ్రీన్ సత్యసాయి జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు.
శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్స్, మండల స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్ లు, ఎంపిడివోలు, సంబంధిత అధికారులతో స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్ర, సీజనల్ వ్యాధులు, చెత్త సేకరణ, హౌస్ హెూల్డ్ సర్వీసెస్, బయోమెట్రిక్ హాజరు, వ్యవసాయం తదితర అంశాలపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పారిశుద్ధ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి, విరివిగా మొక్కలు నాటాలని, పచ్చదనం లాభాల గురించి తెలపాలన్నారు. స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన పెంచేలా ర్యాలీలునిర్వహించాలన్నారు. విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసి మెయింటెనెన్స్ బాధ్యత ఇవ్వాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలో మండల అధికారులు అందరూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి తప్పక హాజరుకావాలని చెప్పారు. జిల్లాలో విరివిగా మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించాలని అన్నారు. పది లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని అన్నారు. ప్రజా ప్రతినిధులను, అధికారులను, స్వచ్ఛంద సంస్థలను, ప్రజలను, భాగస్వామ్యం చేసి పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమంలో తప్పక ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ చేయాలన్నారు. ఇందులో ప్రజల నుండి మంచి స్పందన వచ్చే విధంగా ఉండాలని అన్నారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏయే ప్రాంతాల్లో ఎక్కువగా వ్యాధులు ఉన్నాయో నివేదికలు పంపాలని చెప్పారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు,ప్రభుత్వ సేవలలో ఉద్యోగులు ప్రతి అంశంలోనూ వ్యక్తిగత శ్రద్ధ వహించి సేవలందించాలని చెప్పారు. వందశాతం మేర ప్రజల నుండి సంతృప్తి స్థాయి పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క పారామీటర్స్ లో ముందుండాలని అన్నారు. ప్రజల అర్జీలను వేగవంతంగా పరిష్కరించేందుకు, అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమాధానం ఇవ్వాలని అన్నారు. హౌస్ హెూల్డ్ సర్వీసెస్ అంశములో నాణ్యతగా పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. తప్పులు లేని వివరాలు ఇవ్వాలన్నారు. బయోమెట్రిక్ హాజరు శాతాన్ని పెంచాలన్నారు. ఈ పి టి ఎస్ యాప్లో 100 శాతం అందరూ అధికారులు నమోదు చేయాలని అన్నారు. యూరియా ఎంత నిల్వ ఉందని , ఎంత మేర పంపిణీ చేసారు,ఏరోజుకు ఆరోజు డేటా పక్కాగా నిర్వహించాలన్నారు. రైతులకు స్లాట్ పద్ధతిలో టోకెన్ ద్వారా సమయము తెలిపే పంపిణీ చేయాలన్నారు. యూరియా ఎంత అవసరమో ఆమెరకు ఇండెంట్ సరి చేసుకొని యూరియా కొరతను అధిగమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సిపిఓ విజయ్ కుమార్, డిపిఓ సమత, జివిస్డబ్ల్యూఎస్ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, అటవీ శాఖ అధికారి చక్రపాణి, డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ విజయేంద్ర ప్రసాద్ తదితర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిధులు కోసం మంత్రిని కలిసిన పార్వతీపురం

## ఎమ్మెల్యే విజయ చంద్ర

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

రహదారులు, భవనాల శాఖ మంత్రి బిసిజనార్ధన్ రెడ్డిని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శుక్రవారం కలిసారు. అమరావతిలో మంత్రిని కలిసి ఎమ్మెల్యే విజయ్ చంద్ర పార్వతీపురం నియోజకవర్గంలో రోడ్లకు నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేసారు. ముఖ్యంగా పార్వతీపురం మండలం వెంకంపేట, సీతానగరం మండలం పెదఅంకలాం, బూర్జ గ్రామాలకు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు అంతర్జాతీయ రహదారిలో చాలా ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రమాదాలు నివారణకు సంభవించకుండా అసెంబ్లీలో గల మెత్తగానని ఎమ్మెల్యే అన్నారు.రాయగడ చతిస్గడ్, విశాఖపట్నం ప్రతిరోజు అనేక వాహనాలు తిరుగుతున్నాయని ప్రజా ప్రాణే ముఖ్యమని అందుకోసమే ప్రత్యేకంగా అసెంబ్లీలో మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు మాట్లాడతానని తెలిపారు. అలాగే పార్వతీపురం బైపాస్ నుండి జాతీయ రహదారికి



అనుసంధానం రోడ్డు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

# నగరంలో విజయవాడ ఉత్సవ్ సందడి

## రాణిగారితోట లో జోష్ నింపిన ఫ్లాష్ మాబ్

విజయవాడ, : ఎల్లో సింగం

నగరంలో సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ వరకు జరిగే విజయవాడ ఉత్సవ్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రజలకు విజయవాడ ఉత్సవ్ గురించి తెలిసే విదంగా ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహిస్తున్న ఫ్లాష్ మాబ్స్ ప్రజలను ఆకట్టుకుంటున్నాయిరాణిగారి తోటలోని వైట్ హౌస్ దగ్గర . శు క్రవారం విజయవాడ ఉత్సవ్ టీమ్ నిర్వహించిన ఫ్లాష్ మాబ్ ఆ ప్రాంతవాలను బాగా ఆకర్షించింది. విజయవాడ వాణిజ్యం, రాజకీయంతోపాటు కళలకు, కళాకారులకు రాజధాని అని, ఆ కళలకు పునర్వైభవం తీసుకురావటానికే విజయవాడ ఉత్సవ్ ఏర్పాటు చేయటం జరుగుతుందని ఎన్డీయే నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు నాగుర్, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పులిపాటి రాజు, 18వ డివిజన్ అధ్యక్షుడు వేముల దుర్గారావు, టిడిపి నాయకులు కొప్పోలు శ్రీనివాస్ చౌదరి, కొక్కెర తిరుపతయ్య యాదవ్ లతోపాటు నగరవాసులు పాల్గొన్నారు.

# సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌కు

## దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సీఎండీగా అవార్డు

### ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ హెచ్ఆర్ఎం కాంగ్రెస్ ద్వారా పురస్కారం ప్రదానం.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లోస్ సింగం

కొత్తగూడెం టౌన్ .సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో నడుపుతూ, గత ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు వివిధ వ్యాపార విస్తరణ చర్యలతో సంస్థకు గట్టి ఆర్థిక పునాదులు వేసిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ కు మరో ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సంస్థల నాయకుల కేటగిరీలో అత్యుత్తమ సీఎండీగా గుర్తిస్తూ ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ హెచ్ఆర్ఎం కాంగ్రెస్ వారు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఏసియా పసిఫిక్ హెచ్ ఆర్ ఎం కాంగ్రెస్ వారు గురువారం సాయంత్రం బెంగళూరులో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో ఈ అవార్డును ఆయన స్వీకరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈస్టర్న్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ఇన్ మేనేజ్మెంట్ (కోల్కతా) ఛైర్మన్ , డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.పి.బెనర్జీ, అడ్వాంటెజ్ గ్రూప్ వ్యవస్థాపకురాలు స్మితి భట దియోరా తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ సంస్థ ఆర్థిక వ్యవహారాలలో ఫైనాన్షియల్ ఇంజినీరింగ్ ప్రక్రియ చేపట్టి సంస్థకు బలమైన ఆర్థిక పునాది వేశారు. ముఖ్యంగా సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రమైన ఒడిశాలో నైనీ బొగ్గ బ్లాకును ప్రారంభించడంలో కీలకపాత్ర పోషించారు. వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించడం కోసం రెండు ఏజెన్సీలను ఏర్పాటు చేసుకొని అధ్యయనం జరుపుతున్నారు. కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కూడా దక్కించుకోవడం విశేషం. రాజస్థాన్ లో సోలార్, థర్మల్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒప్పందం చేసుకోవడంలో ప్రత్యేక చొరవ చూపారు. ముఖ్యంగా కార్మిక సంక్షేమ కార్యక్రమాలు, సమీప గ్రామాల్లో సామాజిక బాధ్యత కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేయడాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. అదే సమయంలో కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా కార్మికులందరికీ కోటి రూపాయల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సంస్థ వ్యాపార విస్తరణలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వయంగా 20 వేల కు పైగా మొక్కలు నాటడాన్ని కొనియాడారు. గత ఏడాది కాలంగా చేపట్టిన విస్తృత అభివృద్ధి, సంక్షేమ, సీఎస్ఆర్ కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు బహూకరించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.తనకు ప్రతిష్టాత్మక అవార్డు రావడంపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ హర్షం వ్యక్తం చేస్తూ.. ఇది సింగరేణి కార్మికులు, అధికారుల సమష్టి కృషికి దక్కిన గుర్తింపు అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణిని విశ్వవ్యాప్తం చేయడానికి ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు.

# ఎఐటియుసి ఆధ్వర్యంలో జిఎం కార్యాలయన్నీ ముట్టడి

- భారీధర్నా చేసి అనంతరం జిఎం షాలెం రాజు కు వినతి పత్రం అందజేత
- వెంటనే సమస్యలు పరిష్కరించ కపోతే సమ్మెకు పిలుపునిస్తామ నియాజమాన్యాన్ని హెచ్చరించిన గుర్తింపు సంఘం.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్ .శుక్రవారం సాయంత్రం సింగరేణి గుర్తింపు సంఘం ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వి మల్లికార్జున్ రావు ఆధ్వర్యం లో జిఎం కార్యాలయం ఎదుట భారీఎత్తున ధర్నా,ముట్టడి చేసి జిఎం షాలెం రాజు కి మెమొరాండం ఇచ్చారు అనంతరం అనంతరం అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యా మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న మొండి వైఖరిని తీవ్రంగా ఖండించారు ,మరియు d¾%&యండి తో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో కార్మికుల కోసం ఒప్పుకున్న డిమాండ్లపై వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని,అదేవిధంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి అందులో 35% లాభాల వాటాను కార్మికులకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు,మరియు కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అని కోరారు,లేనిపక్షం లో కార్మికుల హక్కుల కోసం పోరాటం తప్పదని పేర్కొంటూ,సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సమ్మెకు సైతం పిలుపునిస్తాం అని యాజమాన్యాన్ని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమం లో,కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి,సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి,సహాయ కార్యదర్శిలు గట్టయ్య, రాము,వైస్ ప్రెసిడెంట్ శేషగిరిరావు,సత్తుపల్లి కార్యదర్శి సుధాకర్,ఆఫీస్ బెరర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, హీరలాల్, కుర్రు రమేష్,పిట్ కార్యదర్శిలు మధుకృష్ణ, కిషోర్, నర్సింరావు, సౌజన్య, భరణి, సీనియర్ నాయకులు, సురేందర్, మురళి, క్రిస్టోఫర్, గుమ్మడివీరయ్య ,కోటి,రవి ,కుమారకృష్ణ, భుక్యరమేష్, బండి వెంకటరమణ, కుమార్,మహిళా కార్మికులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# 3 ఇంక్లైన్ లో ఈ నెల 21 నుండి రెజ్లింగ్ శిక్షణ శిబిరం

## జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమేచూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ నుండి 10 రోజులపాటు కొత్తగూడెం, చుంచుపల్లి మండలం 3 ఇంక్లైన్ లోనీ తెలంగాణ క్రీడా మైదానం నందు రెజ్లింగ్ శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.అక్టోబర్ నెల నుండి ప్రారంభంఅసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.అక్టోబర్ నెల నుండి ప్రారంభం కానున్న స్కూల్ గేమ్స్, సీఎం కప్, అసోసియేషన్ లు నిర్వహించే రెజ్లింగ్ పోటీలలో జిల్లా క్రీడాకారులు పాల్గొని సత్తా చాటి పతకాలు గెలుపొందేందుకు గాను ఈ 10 రోజులపాటు రెజ్లింగ్ లొ ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు కాశీ హుస్సేన్ వివరించారు.ఉదయం, సాయంత్రం ,కూడా నిర్వహించనున్న ఈ శిబిరాన్ని జిల్లాలోని బాల,బాలికలు యువతీ ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని కాశీ హుస్సేన్ కోరారు .వివరాలకు : పి కాశీ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ సెల్ నెంబర్ 9949761181 ను సంప్రదించాల్సిందిగా కోరారు.

## నానో ఎరువులపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని బేబినాయన విజ్ఞప్తి.,




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

రైతుల కోసం నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించడం కాలానుగుణ అవసరమని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్వీఎస్కెకె రంగారావు (బేబినాయన) అన్నారు. గురువారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది రైతులు ఎరువుల కొరతతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇకపై అలాంటి పరిస్థితులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతుల భారం తగ్గించి, పంట దిగుబడులు పెంచే శక్తి నానో ఎరువులకు ఉందని ఎమ్మెల్యే బేబినాయన స్పష్టం చేశారు. అయితే, ఈ ఎరువుల వినియోగం, మోతాదు, ప్రయోజనాలపై రైతులకు స్పష్టమైన అవగాహన లేకపోవడం వల్ల అవి సరైన స్థాయిలో వాడుకలోకి రాక పోతున్నా యని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవే త్తలు కలిసి ప్రతి గ్రామంలోని రైతు సద స్సులు నిర్వహించి, నానో ఎరువుల ప్ర యోజనాలను వివరించాలని సూచిం చారు.నానో ఎరువులు పంటలకు తక్కు వ ఖర్చుతో ఎక్కువ ఫలితాలను ఇస్తా యని, ఇవి భూమి సారాన్ని కాపాడట మే కాకుండా పర్యావరణానికి కూడా మేలు చేస్తాయని ఎమ్మెల్యే బేబినాయ న వివరించారు.కృషి శక్తి పెంచే ఈ సాం కేతికతను రైతులు అర్థం చేసుకుని సరి గ్గా వినియోగించినప్పుడే వ్యవసాయ రంగంలో స్థిరమైన అభివృద్ధి సాధ్యమ వుతుందని తెలిపారు.రైతుల కోసం శిక్ష ణా కార్యక్రమాలు, ప్రదర్శనలు, అవగా హన శిబిరాలు పెద్ద ఎత్తున నిర్వహించే లా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం, సంబంధిత శాఖల దృష్టికి తీసుకువెళ్లా లని ఎమ్మెల్యే బేబినాయన తెలియజే శారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ సంక్షే మానికి పునాది అని పేర్కొంటూ నానో ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించేం దుకు ప్రత్యేక ప్రణాళికను అమలు చే యాలని ఎమ్మెల్యే బేబినాయన ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఆరోగ్య మహిళలతోనే శక్తివంతమైన కుటుంబం -డాక్టర్ ప్రత్యుష





నిమ్మనపల్లి ఎల్లో సింగం

ఆరోగ్యమైన మహిళలతోనే శక్తివంతమైన కుటుంబాన్ని నిర్మించవచ్చు అని నిమ్మనపల్లి పీ. హెచ్. సి. వైద్యులు డాక్టర్ ప్రత్యుష అన్నారు. శుక్రవారం వెంగం వారి పల్లి గ్రామం లో ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమము లాంచనంగా ప్రారంభించారు.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు మహిళా ఆరోగ్యం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంములు పెద్ద పీట వేస్తున్నాయి. ఈ పౌష్టికాహారం గర్భిణీలకు పంపిణీ చేయడం, క్యాన్సర్ స్క్రీనింగ్, జీవన శైలి లో మార్పులు పై అవగాహనా సదస్సు, వ్యాధి నిరోధక టీకాలు, ప్రధాన మంత్రి ఆరోగ్య భీమా కార్డుల నమోదు, సికెల్ సెల్ పరీక్షలు, మందుల పంపిణీ నిర్వహించడం జరిగింది.అనంతరం స్వస్థ నారీ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో వైద్యులు డాక్టర్ ప్రత్యుష, , డిప్యూటీ హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ,టి. బి పర్యవేక్షకులు నాగిరెడ్డ, సూపెర్వైజర్దేవేంద్ర, దేవకుమారి,అంగన్వాడీ పర్యవేక్షకులు, ఎమ్. ఎల్. హెచ్. పీ లు,శకుంతల, కరుణ,,ఏ. ఎన్. ఎమ్ శోభరాణి లు,అంగన్వాడీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# బొబ్బిలిలో ఘనంగా అన్న క్యాంటీన్ వార్షికోత్సవం..

## ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ,ఎమ్మెల్యే బేబినాయనకు కృతజ్ఞతలు తెలిపిన బొబ్బిలి నియోజకవర్గ ప్రజలు..





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- బొబ్బిలి పట్టణంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నేటితో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన ఆదేశాలు మేరకు బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు, బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా టీడీపీ పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు, బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా టీడీపీ పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు సుంకరి సాయిరమేష్, టీడీపీ కౌన్సిలర్లు, వార్డు ఇన్ ఛార్జ్ లు, టీడీపీ నాయకులు మరి యు కార్యకర్తలు కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్యే బేబినాయన చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.కూటమి ప్రభు త్వం ఏర్పడినంత వరకు ఎమ్మెల్యే బేబినాయన తన సొంత నిధులతో బొబ్బిలిలో అన్న క్యాంటీన్ ను నిర్వ హించగా, క్యాంటీన్ లో నిస్వార్థంగా సేవలు అందించిన టీడీపీ శ్రేణులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి మరియు టీడీపీ నాయకులు శుక్రవారం ప్రజలకు భోజనాలను వడ్డించారు అన్న క్యాంటీ న్ లో భోజనం చేసినవారికి,ఎమ్మెల్యే బేబినాయన మరియు అరటిపళ్ళు అందజేశారు.ఎంతటి పని ఒత్తిడిలో ఉన్నా అన్న క్యాంటీన్ ను అనునిత్యం పర్యవేక్షిస్తూ, ప్రజలకు నాణ్యమైన భోజనం అందిం చేలా చూస్తున్న ఎమ్మెల్యే బేబినాయన కు బొబ్బిలి నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు...

## కొత్తగూడెం సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స

### - 8 కిలోల కాంప్లెక్స్ ఓవేరియన్ ట్యూమర్ విజయవంతంగా తొలగింపు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**

కొత్తగూడెం: సింగరేణి మెయిన్ హాస్పిటల్, కొత్తగూడెం లోని నిపుణ వైద్యుల బృందం 65 ఏళ్ల వయస్సు గల మహిళకు 8 కిలోల బరువు గల కాంప్లెక్స్ ఓవేరియన్ ట్యూమర్ ను విజయవంతంగా తొలగించారు. రోగి అనేక ప్రైవేట్ హాస్పిటల్ లలో తిరిగి ఎక్కడ కూడా శస్త్రచికిత్స చేయడం క్లిష్టం అని తెలిపిన తర్వాత సింగరేణి ప్రధాన ఆసుపత్రికి రావడం జరిగింది. ఈ శస్త్రచికిత్సను సింగరేణి ప్రధాన ఆసుపత్రి బృందం 19.09.2025 న కంబైన్డ్ స్పైనల్ మరియు ఎపిడ్యూరల్ అనస్థీషియా కింద నిర్వహించారు.రోగి హైపర్ టెన్షన్, అనీమియా మరియు ఇతర కో-మోర్బిడిటీలతో ఆసుపత్రికి వచ్చారు. వైద్యుల బృందం క్షుణ్ణంగా పరిశీలించి శస్త్రచికిత్సకు సిద్ధం చేసి, సఫలీకృతం చేశారు.ఇంతకు ముందు 12.09.2025 న కూడా ఇదే ఆసుపత్రిలో ఇలాంటి కాంప్లెక్స్ ఓవేరియన్ ట్యూమర్ కేసు విజయవంతంగా పూర్తి చేశారు. వరుసగా రెండు ప్రధాన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా సింగరేణి మెయిన్ హాస్పిటల్ వైద్యుల నైపుణ్యం మరియు అత్యాధునిక వైద్య సదుపాయాలు మరొక్కసారి నిరూపితమయ్యాయి. ఈ విజయవంతమైన శస్త్రచికిత్సలో గైనకాలజీ, అనస్థీషియా, నర్సింగ్ మరియు పారామెడికల్ బృందాలు సమన్వయంతో పనిచేశారు. రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉంది. ఈ శస్త్రచికిత్స లో సింగరేణి ప్రధాన ఆసుపత్రి గైనకాలజిస్ట్ మాలతి, జనరల్ సర్జన్ వినూత్న, అనస్థియలిస్ట్ లు కాళేశ్వర్, కృష్ణమూర్తి, రవళి పాల్గొన్నారు.ఈ సర్జరీ లలో పాల్గొన్న వైద్య సిబ్బందిని చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ , అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉష అభినందించారు.



## రాజనాల మాణిక్యాలరావును పరామర్శించిన విక్కుర్తి



**చల్లపల్లి : ఎల్లోసింగం న్యూస్**

రాధా - రంగ మిత్ర మండలి దివి యూనిట్ అధ్యక్షులు రాజనాల మాణిక్యాలరావును ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పరామర్శించారు.రాజనాల మాణిక్యాలరావు ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకున్నారు.విషయం తెలుసుకున్న శ్రీనివాస్ చల్లపల్లిలో మాణిక్యాలరావును శుక్రవారం సాయంత్రం పరామర్శించి, అనారోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. మాణిక్యాలరావు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆకాంక్షించారు.పరామర్శించిన వారిలో విక్కుర్తి రాంబాబు,న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ,షేక్ బాజీ,హోటల్ ప్రసాద్, విజయ్ కుమార్,పులిగడ్డ చంద్ర,బర్మా శ్రీను,రేపల్లె ఈశ్వరరావు, రేపల్లె ముసలయ్య,బర్మా బుజ్జి,వి.రాజా,బొప్పన హరి కిరణ్,పున్నయ చౌదరి తదితరులు ఉన్నారు.

## ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**

కొత్తగూడెం టౌన్ .స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ వీసిలో పాల్గోన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ వీసిలో పాల్గోన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ డేటాను 2025 డేటాతో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్. 2002, ప్రస్తుత ఓటరు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లకు సంబంధించి ఎన్నికల కమీషన్ నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం రిపోర్టు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ సెప్టెంబర్ 24 నాటికి పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్డిఓ మధు, ఎలక్షన్ సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఏఈఆర్వోలు ధారా ప్రసాద్, పుల్లయ్య, తదితరులు మరియు ఎన్నికల నిర్వహణ సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.




## ఖాళీ స్థల యజమానులకు స్థలాలు శుభ్రం చేసుకోవాలి



**గుంటూరు, ఎల్లోసింగం**

గుంటూరు నగరం లోవార్డ్ సచివాలయాల వారీగా పిచ్చి మొక్కలు పెరిగి చుట్టుపక్కల నివాసితులకు ఇబ్బందిగా ఉన్న ఖాళీ స్థల యజమానులకు స్థలాలు శుభ్రం చేసుకోవాలని లేకుంటే అపరాధ రుసుం విధిస్తామని నోటీసులు ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం కావేరి నగర్, కెవిపి కాలనీ, రత్నగిరి కాలనీ, విజయపురి కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుద్యం, ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. జిటి రోడ్ లో ఆక్రమణలను పరిశీలించి, వాటిని తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అనంతరం విజయపురి కాలనీ, రత్నపురి కాలనీల్లో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాల కొలతలను, ప్లాన్ ని పరిశీలించారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడాలి

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని.**

**- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.4.50కోట్ల అభివృద్ధి పనుల కు శంకుస్థాపన.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్. పెదవిద్యార్థులు విద్యనభ్యసించే ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.3.92కోట్ల టిజిబిఐఈ నిధులతో నిర్మించనున్న నూతన భవనాల సముదాయానికి, రూ.58లక్షల వ్యయంతో చేపట్టనునన్న మరమ్మత్తు పనులకు శుక్రవారం అయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సకల సౌకర్యాలు కల్పించయేందుకు కృషి చేస్తున్నానని, ప్రైవేటుకు ధీటుగా పేద విద్యార్థులకు విద్యనందించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. అసౌకర్యాల వల్ల పెదవిద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులను అధిగమించాల్సి అవసరం ఉందని, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కోరారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల వేలాదిమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది సమాజానికి అందించిందని, ఉన్నత హెూదాలో ఈ కళాశాల చదివిన విద్యార్థులు ఉన్నారని, ఎలాంటి విద్యాసంస్థను మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సుజాతనగర్లో జూనియర్ కళాశాలను మంజూరు చేయించడం జరిగిందని, మైనార్టీ రెసిడెంటిల్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాల, రామచంద్ర డిగ్రీ కళాశాల, పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ పాఠశాలల్లో ఎప్పటికి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. పనులను నాణ్యతగా చేపట్టాలని, త్వరితగతిన పనులు పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, ఆర్డీవో మధు, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ కత్తి రమేష్, ఈఈ కె బుగ్గయ్య, డీఈ



నాగేశ్వరాచారి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసీల్దార్ పుల్లయ్య, పంచాయతిరాజ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లెలు అభివృద్ధి చెందితేనే సమాజాభివృద్ధి

**- రూ.10 కోట్లతో రేగళ్ల-కరకవాగు రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ చేపడుతున్నాం.**


**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్. రహదారుల సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ముందస్తు ప్రణాళికతో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని, నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా అభివృద్ధి జరుగుతున్న పనుల దృశ్యాలు దర్శనమిస్తాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని బంగారుచెలక, లక్ష్మీపురం, మైలారం, రేగళ్ల, గట్టుమల్ల గ్రామపంచాయితీల పరిధిలో రూ.1.48కోట్ల డిఎంఎఫ్టి, ఎన్ఆర్ఈజిఎస్, ఎస్పిపి నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, పూర్తయిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాల పరిధిలోని రేగళ్ల–కరకవాగు రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగుకు రూ.10కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ రోడ్డు పూర్తయితే రావణసమస్యకు పరిస్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామాల అనుసంధాన రోడ్లు, అంతర్గత రహదారులు, ప్రధాన రహదారులు పటిష్టంగా నిర్మిస్తామని, భవిష్యత్తులు రావణసమస్యలు లేకుండా పరిస్కారం చూపెడతామన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి సాధిస్తుందని, ప్రతి గ్రామంలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు అనతికాలంలోనే సమకూరుస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, నాయకులు దారా శ్రీను, కంటెం సత్యనారాయణ, జోగా రామయ్య, నూనావత్ గోవిందు, కోడి లింగయ్య, పరుపర్తి రాజు, జోగా రాజబాబు, రమేష్, సర్వాన్, శాపావత్ రవి, జర్పుల ఉపేందర్, మాడెం ప్రసాద్, రాంబాబు, లక్ష్మీనారాయణ, ముత్తయ్య, మోహన్, ఎంపిడివో అంకుబాబు, ఆర్ఐ ప్రవీణ్, అధికారులు రవి, వీరన్న, మహాలక్ష్మి, శివలాల్, మెస్సు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# దీపం 2 పథకం లోని విషయములపై సమావేశం



జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ విజయనగరం వారి అధ్యక్షత జిల్లాలోని జిల్లా పౌర సరఫరాల అధికారి, లీడ్ బ్యాంకు మేనేజర్, HPCL, IOCL మరియు BPCL గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దార్ విజయనగరం వారు మొదలగు వారితో జాయింట్ కలెక్టర్ వారి ఛాంబర్ నందు నేడు అనగా 19.09.2025దిన సాయంత్రం 05.00 గం. లకు రాష్ట్ర ప్రభుత్వం వారి ప్రతిష్టాత్మక పథకాలలో ఒకటైన దీపం 2 పథకం లోని విషయములపై సమావేశం నిర్వహించినారు. సదరు సమావేశములో జిల్లా జాయింట్ కలెక్టర్ వారు మాట్లాడుతూ, దీపం 2 పథకం క్రింద సబ్సిడీ నగదు failureకేసులు గల కారణాలు అయిన ఆధార్ నెంబర్ Active లో లేకపోవడం, బ్యాంకు ఖాతా నంబర్కు ఆధార్ నెంబర్ మ్యాప్ చేయబడకపోవడం మరియు కు ఖాతా బ్లాక్ చేయబడుట లేదా స్తంభింపజేయబడుటవలన వినియోగదారులకు సబ్సిడీ నగదు వారి ఖాతాలలో జమ కావడం లేదని, ఇందు విషయమై ప్రతి గ్యాస్ ఏజెన్సీ డీలర్ వారి పరిధిలో గల వినియోగదారులకువినియోగదారులకు సబ్సిడీ నగదు వారి ఖాతాలలో జమ కావడం లేదని, ఇందు విషయమై ప్రతి గ్యాస్ ఏజెన్సీ డీలర్ వారి పరిధిలో గల వినియోగదారులకు దీపం 2 పథకం క్రింద సబ్సిడీ నగదు జమకానిచో, వారికి సదరు నగదు వారి బ్యాంకు ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని గ్యాస్ డెలివరీ సమయంలో డెలివరీ బాయ్స్ వినియోగదారుల నుండి గ్యాస్ ధర కన్న అదనపు నగదు తీసుకోరాదని ఆ విధంగా తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని తెలియజేసారు. అదే విధంగా డెలివరీ బాయ్స్ వినియోగదారులతో సరైన ప్రవర్తన కలిగి ఉండాలని తెలియజేసారు. దీపం 2 పథకం క్రింద జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల పైన ఎటువంటి పిర్యాధులు వచ్చిన యెడల వారిపై చర్యలు తీసుకోబడునని గ్యాస్ ఏజెన్సీ వారిని హెచ్చరించినారు.ఇందుకు గాను గ్యాస్ ఏజెన్సీ డీలర్లు వారి పరిధిలో గల అర్హులైన జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల పైన ఎటువంటి పిర్యాధులు వచ్చిన యెడల వారిపై చర్యలు తీసుకోబడునని గ్యాస్ ఏజెన్సీ వారిని హెచ్చరించినారు.ఇందుకు గాను గ్యాస్ ఏజెన్సీ డీలర్లు వారి పరిధిలో గల అర్హులైన వినియోగదారులకు వారి బ్యాంకు ఖాతాలలో దీపం పథకం క్రింద సబ్సిడీ నగదు జమ అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# విద్యార్థుల విద్యాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాలి: పివో



సీతంపేట సెప్టెంబర్ 19(ఎల్లో సింగం)

ఐటిడిఎపరిధిలోనిఆశ్రమపాఠశాలలు, గురుకులాల్లో చదువుతున్న గిరిజనవిద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలనిస్థానిక ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. శుక్రవారంఆయనఐటిడిఎపరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,గురుకులాల ప్రిన్సిపాళ్లు, హాస్టళ్ల వెల్ఫేర్అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఆశ్రమపాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్ల శాతాన్నిపెంచాలన్నారు. ప్రతిఏటా విద్యార్థులసంఖ్యపెంచడానికి ప్రధానోపాధ్యాయులు చర్యలుతీసుకోవాలన్నారు. విద్యార్థులందరికీ పుస్తకాలు,యూనిఫాం పంపిణీ చేయాలన్నారు. ఇంకాపుస్తకాలు పూర్తిస్థాయిలో అందని పాఠశాలలకువెంటనే పుస్తకాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలనిఅధికారులకు సూచించారు. పాఠశాలల్లో ప్రతిగురువారం ఎఎన్ఎం, వైద్య సిబ్బంది పాఠశాలకువచ్చి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసేలా చర్యలుతీసుకోవాలని అన్నారు. తల్లికి వందనం డబ్బులుఇంకా జమకాని విద్యార్థులుంటే వారి సమస్యలనువెంటనే పరిష్కరించి డబ్బులు జమయ్యేలా చర్యలుతీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల్లో తాగునీటినిఆర్ డబ్ల్యుఎస్ అధికారులతో నాణ్యత పరీక్షలుచేయించాలని సూచించారు.ఎటిడబ్ల్యుఒలుక్షేత్రస్థాయిలో పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకుపెడుతున్న భోజనం నాణ్యతనుపరిశీలించాలనిఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారంభోజనం పెట్టాలని అన్నారు. పదో తరగతివిద్యార్థులపై ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలని,ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు చర్యలుతీసుకోవాలని సూచించారు.వెనుకబడివిద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలపరిసరాలు పరిశుభ్రంగా ఉండాలనిసూచించారు.ముఖ్యంగా మరుగుదొడ్లను ప్రతి రోజూ శుభ్రపర్చాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటుక్రీడల్లోనూ ప్రోత్సహించాలని అన్నారు.కార్యక్రమంలో ఎపిఒ జి.చిన్నబాబు,డిడిఅన్నదొర,డిప్యూటీ డిఇఒ రామ్మోహనరావు, ఎటిడబ్ల్యుఒలుసూర్యం, మల్లికార్జునరావు, డిడి సెక్షన్ సూపరింటెండెంట్ అప్పారావు, పిఎంఆర్సీ జిసిడిఒరాములమ్మ, సిఎంఒ చిరంజీవులు, అన్నిపాఠశాలలప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు,హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

సీతంపేట సెప్టెంబర్ 19(ఎల్లో సింగం)

స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్లో 33/11 కెవి, కుసిమి11కెవి ఫీడర్ నిర్వహణ పనులు శనివారం నిర్వహిస్తున్నామని ట్రాన్స్కో ఇఇ విష్ణుమూర్తి ఒకప్రకటనలో తెలిపారు. ఈ పనుల వల్ల కుసిమి చుట్టు పక్కల గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్న 2గంటల వరకు విద్యుత్ అంతరాయంఉంటుందన్నారు. కావున వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాల్సిందిగా కోరారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in